శ్రీవారి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

ప్రత్యేక పూజలు నిర్వహించిన రెడ్డి అప్పల నాయుడు

ఏలూరు, డిసెంబర్ 27 (తెలుగుప్రభ): వెంకటేశ్వర స్వామివారి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా వర్ధిల్లాలని ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పల నాయుడు ఆకాంక్షించారు. ఏలూరు ఆర్.ఆర్.పేటలోని శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవాలయాన్ని శనివారం సందర్శించిన ఆయన ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత ఆయనకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆత్మీయ స్వాగతం లభించింది. అనంతరం స్వామివారిని దర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు..ఆయన మాట్లాడుతూ భక్తులకు ఆరోగ్యాన్ని ప్రసాదించే శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆశీస్సులు ఆంధ్ర రాష్ట్ర ప్రజలందరిపై మెండుగా ఉండాలని ఆకాంక్షించారు. శ్రీ వారి త్రిసప్తాహ బ్రహ్మోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న కమిటీ సభ్యులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ శ్రీమతి పాలడుగు వెంకట రమాదేవి గారు, ధర్మకర్తలు ఈతకోట శ్రీనివాస్ రావు, నంగులూరి సత్యనారాయణ, బొత్స మధు, గోకా నెహ్రూ బాబు, కందుకూరి వెంకట సీతారామాంజనేయ శర్మ, సువ్వాడ పద్మావతి, చౌటుపల్లి తులసి, డొక్కు రమాదేవి, గుమ్మడి లక్ష్మీ గణేశ్వరీ, రంభా అనసూయ, ఎక్స్ అఫిషియో సభ్యులు శ్రీమాన్ కిళాంబి మారుతి శ్రీనివాస్ రామానుజాచార్యులు జనసేన నాయకులు వినోద్, భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ఏలూరులో గుంతల రోడ్లకు మోక్షం

- 59.68 కి.మీ రోడ్ల మరమ్మతులకు అనుమతుల మంజూరు
- ఎంపీ పుట్టా మహేష్ విజ్ఞప్తులను పరిగణలోకి తీసుకున్న ప్రభుత్వం
- జిల్లా రహదారులకు ప్రత్యేకంగా 23.10 కోట్లు కేటాయింపు

ఏలూరు, డిసెంబర్ 27 (తెలుగుప్రభ): రాష్ట్రంలో రహదారులను గుంతలు లేకుండా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీకి అనుగుణంగా రాష్ట్రవ్యాప్తంగా దెబ్బతిన్న పలు రహదారుల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం 500 కోట్లు మంజూరు చేసింది. ఇందులో దాదాపు 300 కోట్లు గతంలో మంజూరు చేసి, పనులు ప్రారంభించకపోవడంతో రద్దైనవి కాగా, 205.12 కోట్లకు తాజాగా పరిపాలనా అనుమతులు ఇచ్చారు. కొత్తగా పరిపాలనా అనుమతులు ఇచ్చిన 205.12 కోట్లలో 117.89 కోట్లు జిల్లా ప్రధాన రహదారులకు, 87.23 కోట్లు రాష్ట్ర రహదారులకు కేటాయించారు. దీనిపై ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ హర్షం వ్యక్తం చేస్తూ ఒక ప్రకటన విడుదల చేశారు. గత వైసీపీ ప్రభుత్వం రహదారుల అభివృద్ధిని పూర్తిగా విస్మరించిందనీ, గ్రామీణ ప్రాంత రోడ్లకు ఒక్క రూపాయి కేటాయించలేదనీ ఎంపీ విమర్శించారు. జాతీయ, రాష్ట్ర, జిల్లా రహదారులకు అనుసంధానంగా ఉన్న రోడ్లన్నింటినీ నిర్లక్ష్యం చేసిందన్న ఎంపీ, ఎక్కడికక్కడ గుంతలు పడి అడుగుకో గొయ్యి ఏర్పడడంతో గత ఐదేళ్లు వాహన దారులు నరకయాతన పడ్డారన్నారు. ప్రమాదాల బారిన పడి ఎంతో మంది ఆసుపత్రి పాలైన ఘటనలు ఎన్నో. ఏడాదిన్నర కిందట అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం రోడ్ల నిర్మాణానికి ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించింది. బాగా పాడైన రోడ్లను తొలుత మార్చాలని భావించి ప్రాధాన్యతా క్రమంలో నిధులు కేటాయిస్తూ వస్తోంది. ఏలూరు పార్లమెంట్ పరిధిలో రోడ్ల పరిస్థితిపై పలుమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకురావటం జరిగిందన్న ఎంపీ పుట్టా మహేష్ కుమార్, తాజాగా రాష్ట్రవ్యాప్తంగా రోడ్ల మరమ్మతులకు మంజూరు చేసిన నిధుల్లో 10శాతం ఏలూరు జిల్లాకే కేటాయించిన ముఖ్యమంత్రికి, రోడ్లు భవనాల శాఖ మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ రహదారుల మరమ్మతుల పనులు ఈ వేసవికాలంలోపు పూర్తిచేసే విధంగా రోడ్లు భవనాల శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.

ఏలూరు జిల్లాలో..

రాష్ట్ర ప్రభుత్వం తాజాగా ఇచ్చిన పరిపాలనా అనుమతుల్లో ఏలూరు జిల్లాకు సంబంధించిన 59.68 కిలోమీటర్ల మేర రహదారులను పునర్నిర్మించనున్నారు. జిల్లాలో వివిధ రహదారులకు మొత్తం 23.10 కోట్ల నిధులు కేటాయించారు. ఇందులో 46.29 కిలోమీటర్ల మేర నిర్మించబోయే జిల్లా ప్రధాన రహదారులకు 15.10 కోట్లు, 13.39 కిలోమీటర్ల మేర నిర్మించబోయే రాష్ట్ర రహదారులకు 8 కోట్లు కేటాయించారు. తీవ్రంగా దెబ్బతిన్న రహదారులను బాగుచేసేందుకు తక్షణ అవసరాల నిమిత్తం ఈ నిధులను వినియోగిస్తారు. ప్రభుత్వం పరిపాలన అనుమతి మంజూరు చేసిన జిల్లా ప్రధాన రహదారుల వివరాలను పరిశీలిస్తే.. చింతలపూడి– కామవరపుకోట మధ్య రహదారిలో పాడైన చోట్ల 5.9 కిలోమీటర్ల మేర, పొంగుటూరు లక్కవరం మధ్య (4.4 కి.మీ), కోడూరు – చౌటుపల్లి (5.6 కి.మీ) నూజివీడు – రావిచెర్ల (4.95 కి.మీ), నిడమర్రు – చిననిండ్రకొలను (1.6 కి.మీ), ధర్మాజీగూడెం – జీలకర్రగూడెం, మరియు రంగాపురం– తడికలపూడి రోడ్లు (18.55 కి.మీ) దాకారం (4.09 కి.మీ) జంగంగూడెం – ముసనూరు మధ్య 1.20 కిలోమీటర్ల మేర రహదారులను పునర్నిర్మించనున్నారు. రాష్ట్ర రహదారుల్లో ఏలూరు – జంగారెడ్డిగూడెం మధ్య బాగా దెబ్బతిన్న 5.79 కిలోమీటర్లు మరియు మేడిశెట్టివారిపాలెం – ఏలూరు రోడ్డు మధ్య పాడైన 7.6 కిలోమీటర్ల మేర రహదారిని నిర్మించనున్నారు. ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యంతో పాడైన రహదారులకు ఇప్పటికైనా మోక్షం కలుగుతున్నందుకు జిల్లా ప్రజానీకంలో ఆనందం వ్యక్తం అవుతోంది. ప్రతీ సమావేశంలోనూ జిల్లా రోడ్ల సమస్యను ప్రస్తావించటమే కాకుండా, ప్రభుత్వం నుంచి ఎక్కువ నిధులు మంజూరు చేయించిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పై ప్రజలు అభినందనలు కురిపిస్తున్నారు.

గిరిజనులపై దాడులు, నిర్బంధాలు ఆపాలి

గిరిజన భూ సమస్యలు పరిష్కరించి న్యాయం చేయాలి

ఏలూరు, డిసెంబర్ 27 (తెలుగుప్రభ): బుట్టాయగూడెం మండలం ఇనుమూరు గిరిజనులపై దాడులు, నిర్బంధాలు, అక్రమ పోలీసు కేసులు ఆపాలని, గిరిజన భూ సమస్యలు పరిష్కరించి న్యాయం చేయాలని ఆదివాసి గిరిజన, వ్యవసాయ కార్మిక, రైతు సంఘాల ఆధ్వర్యంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు డిమాండ్ చేశారు. ఇనుమూరు గిరిజనులకు అండగా ఈనెల 29న జంగారెడ్డిగూడెం ఆర్డీవో కార్యాలయం ముందు, 30న ఏలూరు కలెక్టరేట్ ముందు ధర్నా, నిరసన కార్యక్రమాలు చేపట్టాలని రౌండ్ టేబుల్ సమావేశం నిర్ణయించింది. శనివారం ఏలూరు అన్నే భవనంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాస్ అధ్యక్షతన ఇనుమూరు గిరిజనులకు న్యాయం కోసం ఆదివాసి గిరిజన, వ్యవసాయ కార్మిక,రైతు సంఘాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు రాజనాల రామ్మోహనరావు, సిపిఐ జిల్లా నాయకులు పుప్పాల కన్నబాబు, ఎం సిపిఐ (యు) జిల్లా కార్యదర్శి శావనంపూడి నాగరాజు, ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ జిల్లా నాయకులు కట్టా సత్యనారాయణ, ఆంధ్ర ప్రదేశ్ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా నాయకులు కారం భాస్కర్, ఇనుమూరు గిరిజన భూ బాధితులు పొట్టా రామదుర్గ, తెల్లం బాలాజీ, సిపిఎం ఏలూరు నగర కార్యదర్శి పంపన రవికుమార్ మాట్లాడారు. బుట్టాయిగూడెం మండలానికి చెందిన ఇనుమూరులో ఉన్న 57 గిరిజన కుటుంబాల వారు ఉన్నారని, వీరి జీవనాధరం వ్యవసాయమేనని చెప్పారు. అంతర్వేదిగూడెం శివారు ఇనుమూరు గ్రామ రెవెన్యు పరిధిలో గల సర్వే నెంబర్ 221లో ఎ.3.34 సెంట్లు, 22355 2.8.74 2, 21055 2.6.67 2, 21755 2.7.52 2, 2135 2.9.50, 214లో ఎ.7.00 సెంట్లు ప్రభుత్వ భూములు ఉన్నాయన్నారు. ఈ ప్రభుత్వ భూములను వీరి పూర్వికులు చదును చేసి, సాగులోనికి తెచ్చారని, తరతరాలుగా గిరిజనులు సాగు చేసుకుంటున్నారని వివరించారు. ఈ భూముల ద్వారానే జీవనోపాధి పొందుతున్నారన్నారు. ఈ భూముల్లో 57 గిరిజన కుటుంబాలు బొబ్బర, మినుము, మొక్కజొన్న పంటలను సాగు చేస్తున్నారని చెప్పారు.గిరిజనుల స్వాధీన హక్కు భుక్తంలో అనుభవిస్తున్నారని గతంలో అసైన్ మెంట్ చేయమని గిరిజనులు అనేక సార్లు దరఖాస్తులు పెట్టుకున్నా ప్రభుత్వం స్పందించలేదని విమర్శించారు. ఈ నెల 24న గిరిజనేతర భూస్వాములకు అనుకూలంగా పోలీసులు, మండల రెవెన్యూ అధికారులు గిరిజనులు సాగు చేస్తున్న భూముల్ని దున్నించి, ధ్వంసం చేయడం దుర్మార్గం అని తీవ్రంగా ఖండించారు. వేలాది రూపాయలు ప్రైవేట్ అప్పులు తీసుకువచ్చి పెట్టుబడి పెట్టిన మొక్కజొన్న పంటను భూస్వాములు దౌర్జన్యంగా ధ్వంసం చేశారన్నారు. అడ్డువచ్చిన గిరిజనుల పై పోలీసులు, రెవెన్యూ అధికారులు విచక్షణారహితంగా దాడిచేసి కొట్టారని చెప్పారు. ఈ భూముల సమస్యపై హైకోర్టులో కేసు నమోదై ఉన్నదని, ఏజెన్సీ భూ సమస్యలలో పోలీసులు జోక్యం చేసుకోకూడదని జీవో నెంబర్ 1049/ 28–7–2007 ఉన్నదని గుర్తు చేశారు. అయినా దానికి విరుద్ధంగా పోలీసులు ఏజెన్సీ భూసమస్యల్లో జోక్యం చేసుకుని గిరిజనులు, పేదలపై నిర్బంధాన్ని ప్రయోగించి దాడులు చేయడం తగదన్నారు. గిరిజనులపై దాడికి పాల్పడ్డ వారిపై ఎస్సీ ఎస్టీ కేసులు నమోదు చేయాలన్నారు. ఇనుమూరు గిరిజనులకు న్యాయం చేయకపోతే ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్, వామపక్షాలు, ఆదివాసి గిరిజన, వ్యవసాయ కార్మిక, రైతు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

31న సామాజిక పెన్షన్ల పంపిణీ

కలెక్టర్ కె.వెట్రిసెల్వి

ఏలూరు, డిసెంబర్ 27 (తెలుగుప్రభ): రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్‌టీఆర్ భరోసా పింఛను పథకము ఫించన్లు పంపిణీ ప్రభుత్వ ఆదేశంల ప్రకారం నూతన సంవత్సరం కారణంగా 1వ తేది జనవరి, 2026 పంపిణి చేయవలసిన పెన్షన్లు 31న ఉదయం 7 గంటల నుండి పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి తెలిపారు. ఎన్‌టీఆర్ భరోసాపింఛను పథకము జనవరి నెల పింఛను చెల్లింపులు 31న ఉదయం 7.00 గంటలకు ప్రారంభం అవుతుందని, ఏలూరు జిల్లాలో జనవరి, 2026 నెలలో 2,59,151 మంది ఫించన్ దారులకు 113.68 కోట్ల రూపాయిలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. జిల్లా లో ఫించన్ లు పంపిణీ 31 వ తేదీన 100 శాతం పంపిణీ చేయుటకు చర్యలు తీసుకొనటం జరిగిందని, అనివార్య కారణంల చేత 31 వ తేదీన తీసుకోని వారికి 2వ తేదీన పంపిణీ చేయబడుతుందన్నారు.

జిల్లాలో 5039 మంది సచివాలయ, ఇతర ప్రభుత్వ సిబ్బంది తో ఫించన్ల పంపిణీకి ఏర్పాటు చేయడమైనదని, సచివాలయ సిబ్బంది ద్వారా ఉదయం 7 గంటల నుండి పించను పంపిణి జరిగే విధముగా చర్యలు తిసుకోనవలసినదిగా డిఆర్డిఏ ప్రొజెక్ట్ డైరెక్టర్‌ను కలెక్టర్ ఆదేశించారు. పింఛను పొందేందుకు పింఛను దారులు వారి సంబంధిత ఇళ్లలో అందుబాటులో ఉండేలా సచివాలయ సిబ్బంది ద్వారా ముందస్తు సమాచారం అందించాలని కలెక్టర్ వెట్రిసెల్వి డిఆర్డిఏ ప్రొజెక్ట్ డైరెక్టర్ విజయరాజును ఆదేశించారు.

CHANGE OF NAME

I, KALEPU SIVA KUMAR S/o KALEPU SRINIVASA RAO R/o 20-6-226/2, 8th Line, Sankar Compound, Right Side, Ramalingeswara Peta Vijayawada(Urban), Gandhinagaram, Krishna , Andhra Pradesh-520003, have changed the name of my minor daughter YASHNA CHAMUNDESWARI SIVA KUMAR KALEPU aged 2 years and she shall hereafter be known as YASHNA KALEPU.

ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత

ఏలూరు, డిసెంబర్ 27 (తెలుగుప్రభ): ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత పొందవచ్చునని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి పేర్కొన్నారు. శ్రీవేంకటేశ్వరస్వామి వారి కృప, కటాక్షాలు ఏలూరు నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఏలూరు ఆర్ఆర్ పేటలోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో త్రిసప్తాహ బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా ప్రారంభమైయ్యాయి. ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి, ఆలయ చైర్మన్ పాలడుగు వెంకట రమాదేవి ప్రత్యేక పూజలు చేసి, ఉత్సవాలను ప్రారంభించారు. తొలుత ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే బడేటి చంటికి అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఉత్సవాలను ప్రారంభించిన అనంతరం ఆలయ చుట్టూ ప్రదిక్షణలు చేసి, ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. శుభముహూర్తాన ప్రత్యేక పూజలు నిర్వహించిన అర్చకులు బ్రహ్మోత్సవాలను ప్రారంభించగా, భక్తుల గోవిందనామస్మరణలతో ఆలయ పరిసరాలు మార్మోగాయి. ఆలయ ప్రధానార్చకులు కిళాంబి మారుతీ శ్రీనివాసా రామానుజాచార్యులు, వేదపండితులు యనమండ్ర రవి ప్రకాష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల్లో పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొని, స్వామివారి కృప, కటాక్షాలు పొందాలని కోరారు. ఆలయ చైర్మన్ పాలడుగు వెంకట రమాదేవి మాట్లాడుతూ జనవరి 17వ తేదీ వరకు జరిగే త్రిసప్తాహ బ్రహ్మోత్సవాల్లో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని, స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈనెల 30వ తేదీ ముక్కోటి ఏకాదశి సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు తరలివస్తారని, ఉత్తర ద్వారం ద్వారా స్వామివారిని భక్తులు దర్శించుకునేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎ.ఏం.సి చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారథి, ఆలయ ధర్మకర్తలు ఈతకోట శ్రీనివాసరావు, నంగులూరి సత్యనారాయణ, సువ్వాడ పద్మావతి, గోకా నెహ్రూ బాబు, చౌటుపల్లి తులసి, బొత్స మధు, డొక్కు రమాదేవి, గుమ్మడి లక్ష్మీ గణేశ్వరి, రంభా అనసూయ, కందుకూరి వెంకట సీతారామాంజనేయ శర్మ, ఆలయ మాజీ చైర్మన్ కొంపల్లి తాయారు, కే కృష్ణమాచార్యులు, ఆలయ ఈఓ నల్లూరి సతీష్ కుమార్, డివిజన్ ఇంచార్జ్ పిల్లారిశెట్టి సంధ్యా సురేష్ నాయకులు సిగిరెడ్డి చిరంజీవి, కమ్మ శివరామకృష్ణ, సంబంగి జగదీష్ పాల్గొన్నారు.

కోర్టు మానిటరింగ్ సమావేశం

ఏలూరు, డిసెంబర్ 27 (తెలుగుప్రభ): ఏలూరు జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాలపై శనివారం ఏలూరు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ ఎన్ సూర్య చంద్రరావు జిల్లా కోర్టు మానిటరింగ్ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ అడ్మిన్ కోర్టు మానిటరింగ్ సభ్యులతో మాట్లాడుతూ ఇప్పటి వరకు వివిధ న్యాయ స్థానాలలో విచారణ ఉన్న కేసులు యొక్క వివరాలను గురించి అధికారులను అడిగి తెలుసుకొని సదరు కేసులలో ముద్దాయి హాజరు గురించి, సదరు కేసులలో సాక్షులను న్యాయస్థానాల వద్ద హాజరు పరిచే విషయాలను గురించి ప్రతి ఒక్కరిని అడిగి తెలుసుకుని సకాలంలో సాక్షులను న్యాయ స్థానాల ఎదుట హాజరు పరిచే విషయాలలో సిబ్బందికి తగిన సూచనలు సలహాలు చేశారు.

కోర్టు మానిటరింగ్ సెల్ సభ్యులు ధర్మా యాప్ ద్వారా న్యాయ సహయాక్‌లో ఎప్పటి కప్పుడు కోర్టులో విచారణ కేసులలో డిఫెన్స్ వారు అడిగి ప్రశ్నలకు సాక్షులు ఏ రకంగా సాక్షాలు చెప్పాలనే విషయాలపై కోర్ట్ మానిటరింగ్ సభ్యులు సాక్షులను పెట్టడం వలన గౌరవం న్యాయ స్థానాలలో ఇప్పటి వరకు 41 కేసుల్లో ముద్దాయిలు 51 మంది శిక్షలు శిక్షలు విధించుటకు 2024 నుంచి 2025 మధ్య కాలంలో 156 శాతం శిక్షలు పడుటకు సహకరించిన నేపథ్యంలో ఏలూరు జిల్లాలో కోర్టు మానిటరింగ్ సెల్ (సీఎంసీ) ఏర్పాటు చేసిన నాటి నుండి ఇప్పటివరకు మొత్తం 41 కేసులలో నిందితులకు న్యాయమూర్తులు శిక్షలు విధించారు. 2024 నుండి 2025వ సంవత్సరం వరకు 41 కేసులలో 156% శిక్షలు పడటానికి కృషి చేసిన కోర్టు మానిటరింగ్ సెల్ సభ్యులను జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ ప్రత్యేకంగా ప్రశంసించారు.

Mahindra FINANCE

మహీంద్రా అండ్ మహీంద్రా ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీస్: గేటవే బిల్డింగ్, అపోలో బందర్, ముంబయి-400001.
కార్పొరేట్ ఆఫీస్: బి వింగ్, 3వ అంతస్తు, అగస్య కార్పొరేట్ పార్క్, పిరమల్ అమిటి బిల్డింగ్, కమాని జంక్షన్, కుర్లా, వెస్ట్ ముంబయి-400070.

స్థిరాస్తుల అమ్మకం కోసం అమ్మకం ప్రకటన (నిబంధన 8(6) క్రింద)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 ("రూల్స్")లోని రూల్ 8(6)తో చదవబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ("SARFAESI చట్టం") క్రింద బ్యాంకుకు తనఖా పెట్టిన స్థిరాస్తి అమ్మకం కోసం ఇ-వేలం అమ్మకం ప్రకటన.
మహీంద్రా అండ్ మహీంద్రా ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ ("సెక్యూర్డ్ క్రెడిటర్/NBFC")కు తనఖా పెట్టిన/చార్జ్‌చేసిన దిగువ తెలిపిన స్థిరాస్తులు (ఉమ్మడిగా "ఆస్తి"గా రెఫర్ చేయబడుతుంది). దిగువ తెలిపిన విధంగా నిబంధనలతో చదవబడే SARFAESI చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద బ్యాంకు అధీకృత అధికారి స్వాధీనము చేసుకున్నారని అవి దిగువ ఇ-వేలం షెడ్యూల్ ప్రకారం బిడ్లు కోరుతూ నిబంధనలలోని నిబంధన 8 మరియు 9 క్రింద బ్యాంకు బకాయిలు + దిగువ తెలిపిన విధంగా వడ్డీ రాబట్టుకోవడానికి ఈ తేదీన "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే", "అక్కడ ఏముందో అది", "అక్కడ ఏమున్న సరే" మరియు "ఎటువంటి బాధ్యత లేని పద్ధతి" మీద విక్రయించబడుతుందని సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా ఋణగ్రహీత, గ్యారంటార్(లు) మరియు తనఖాపెట్టినవ్యక్తి(లు)కు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

పార్టీలు, బకాయి మొత్తం మరియు ఆస్తి సంక్షిప్త వివరణ

ఋణగ్రహీత & తనఖాపెట్టిన వ్యక్తి (లు) పేరు	డిమాండ్ మొత్తం, డిమాండ్ ప్రకటన తేది & స్వాధీనత ప్రకటన తేది	ఆస్తి తనిఖీ తేది మరియు సమయం	డాక్యుమెంట్(బు)తో పాటు బిడ్డు స్వీకరణకు ఆఖరి తేది	ఇ-వేలం తేది & సమయం	ఆర్‌పి, ఐయానా & బిఐఎ	అధీకృత అధికారి పేరు, సంప్రదించు నెం. & ఇమెయిల్ ఐడి
1. జాహ్నవి ఏజెన్సీస్ (రుణగ్రహీత) 2. శ్రీ బందారు రమణ (సహ-రుణగ్రహీత1) 3. శ్రీమతి లక్ష్మి బందారు (సహ-రుణగ్రహీత2)	13 జూన్, 2025 నాటికి రూ. 60,61,162.04/- (అరవై లక్షల అరవై ఒక వేల ఒక వంద అరవై రెండు రూపాయలు మరియు నాలుగు పైసలు మాత్రమే)	12.01.2026 నుంచి 16.01.2026 వరకు ఉ. 11.00 గం॥ల నుంచి సా. 05.00 గం॥ల మధ్య	05.02.2026	ఇ-వేలం తేది: 06.02.2026 ఇ-వేలం సమయం: ఉ. 10.00 గం॥ల నుంచి సా. 04.00 గం॥ల వరకు	రిజర్వు ధర: రూ. 18,50,000/- (పద్దెనిమిది లక్షల యాభై వేల రూపాయలు మాత్రమే) ఐయానా సొమ్ము ధరావత్తు: రూ. 1,85,000/- (ఒక లక్షా ఎనభై ఐదు వేల రూపాయలు మాత్రమే) బిడ్ పెంపుదల మొత్తం: రూ. 10,000/- (పది వేల రూపాయలు మాత్రమే)	శ్రీ అజయన్ ఎస్ ఆర్ +91 9645105696. ajayan.sr@mahindrafinance.com శ్రీ సీమా రెడ్డి +91 9949302540 ceema.reddy@mahindrafinance.com మిస్. దీపిక సాయేరాం +91 9445679445 deepika.sayeraam@mahindrafinance.com శ్రీ వరద్ భార్గుకె +91 8097185044 varad.bharnuke@mahindrafinance.com

స్థిరాస్తి(లు) వివరాలు: ఐటం నెం-1- ఆంధ్రప్రదేశ్, 535004, విజయనగరం జిల్లా, ఎస్ఆర్ఒ విజయనగరం వెస్ట్, విజయనగరం మండలం, జొన్నవలస జగన్నాథపురం గ్రామం & గ్రామ పంచాయతీ లోని శ్రీ సత్యసాయి నగర్ వద్ద సర్వే నెం. 109/1 & 2 భాగం, 220 చ.గ.ల విస్తీర్ణంతో ప్లాట్ నెం.22 యావదాస్తి. సరిహద్దులు: **తూర్పు:** ప్లాట్ నెం. 26, **పడమర:** లేఔట్ రోడ్డు, **ఉత్తరం:** ప్లాట్ నెం. 23 & 24, **దక్షిణం:** ప్లాట్ నెం.21.

అమ్మకం యొక్క వివరమైన నియమ నిబంధనల కోసం ఇవ్వబడిన లింక్ https://www.mahindrafinance.com/sme-loans/auction-notices ను రెఫర్ చేయండి లేదా అధీకృత అధికారులను సంప్రదించండి మరియు ఇ-వేలం గైడెన్స్ కొరకు సంప్రదించబడే వ్యక్తి శ్రీ బాలాజీ మన్నూర్, మొబైల్ నెం. 7977701080, ఇ-మెయిల్ ఐడి: Mannur.govindarajan@c1india.com.

తేది: 28.12.2025
ప్రదేశం: విజయనగరం, ఆంధ్రప్రదేశ్

సం/- అధీకృత సంతకందారు,
మహీంద్రా అండ్ మహీంద్రా ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

Altum Credo Home Finance

ఆల్టమ్ క్రెడో హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీస్: అంతస్తు నెం. 7, కల్పతరు ఇన్సినియా, వాడ్లేవాడి, శివాజీనగర్, పూణే - 411005. మహారాష్ట్ర (ఇండియా).

అనుబంధం IV – స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 **("SARFAESI యాక్టు, 2002")** క్రింద ఆల్టమ్ క్రెడో హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ **(ఎసిహెచ్ఎఫ్ఎల్)** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 **("ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్")** లోని రూల్ 3తో చదువబడే చట్టంలోని సెక్షన్ 13 (12) క్రింద సంక్రమించిన అధికారాలు వినియోగించుకుంటూ సదరు నోటీసు స్వీకరించిన తేదీ నుండి 60 రోజుల లోపల నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించవలసినదిగా ఈ దిగువ తెల్పిన రుణగ్రహీత(లు) / సహ రుణగ్రహీత(లు) / గ్యారంటార్ (లు) (ఆకమీదట ఉమ్మడిగా "రుణగ్రహీతలు"గా వ్యవహరించబడతారు) తిరిగి తెల్పిన మొత్తాలు చెల్లించవలసినదిగా కోరుతూ కంపెనీ యొక్క అధీకృత అధికారిచే డిమాండ్ నోటీసు /లు) జారీచేసినారు. రుణగ్రహీతలు సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8తో చదువబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క ఉప సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలు వినియోగించుకుంటూ ఈ దిగువ వివరించిన ఆస్తి యొక్క **లాంఛనప్రాయ / భౌతిక స్వాధీనతను** చేపట్టినారు. హామీ గల ఆస్తులను విడిపించుకొనడానికి అందుబాటులో గల సమయానికి సంబంధించి చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క ఉప సెక్షన్ (8) రుణగ్రహీతల యొక్క దృష్టికి కోరడమైనది. ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలంగా హెచ్చరించునది ఏమనగా ఆస్తితో ఎవ్వరూ ఏవిధంగా వ్యవహరించరాదు. ఒకవేళ వ్యవహరిస్తే అసలు వడ్డీతో పాటు ఈ దిగువ తెల్పిన మొత్తం కొరకు ఎసిహెచ్ఎఫ్ఎల్ యొక్క ఛార్జీకి లోబడి ఉండగలదు.

| రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు) &